# 48th National Library Week Celebrations

## 14th – 19th November, 2015

Organized by

## Department of Library & Information Science

### Inaugural – 14th November, 2015



**Inviting the Guests by Dr. JV Chalapathi Rao, Head, Dept. of Telugu**



**Dr. V. Narayana Rao, Vice – Principal honoured with a bouquet**



**Dr. V. V. Bhanu Murthy, Co-ordinator, Sri Kanyakaparameswari Kalavedika honoured with a bouquet**




Sri R. Ramaswamy, President, SKPVV Hindu High Schools Committee honoured with a bouquet




Sri SVSM Razith Kumar, Secretary & Correspondent honoured with a bouquet



Sri V. Thirupathi Rao, Librarian honoured with a bouquet



Sri T. Bhagya Kumar, Principal, KBN Jr. College honoured with a bouquet





Lightening of the lamp by delegates






Theme of the Library Week Celebrations by Sri V. Thirupathi Rao, Librarian

Speech by Sri T. Bhagya Kumar



Speech by Sri R. Ramaswamy, President, SKPVV Hindu High Schools Committee



Inauguration of Book exhibition by Sri R. Ramaswamy





Guests at the Exhibition










Staff & Students at the Exhibition







School Children at the Exhibition









Staff at the Exhibition

# Competitions





Dr. P. Krishna Murthy, Principal about Rules & Conditions to school children



Essay Writing Competitions



Quiz Competitions



Elocution Competitions




Spell out Competitions

## Valedictory – 19th November, 2015



Sri SVSM Razith Kumar, Secretary & Correspondent addressing the gathering



Brief Report of the Programme by Sri V. Thirupathi Rao, Librarian



Dr. Raavi Saarada, General Secretary, AP Library Association addressing the students



Speech by Sri Rama Krishna, MLC, Vijayawada

## Certificate Distribution






Estd. 1965

Estd. 1965
ఆహ్వానము

కొత్తపేట, విజయవాడ-1.
ఆహ్వానము

ఆహ్వానము
LIBRARY

కొత్తపేట, విజయవాడ-1.
OF LIBRARY

Estd. 1965
LIBRARY

ఆహ్వానము
LIBRARY

ఆహ్వానము
LIBRARY

# PAPER CLIPPINGS – INAUGURAL – 14TH NOVEMBER, 2015

eenadu ఆదివారం 15 నవంబరు 2015

# ఒక మంచి పుస్తకం జీవితాన్నే మార్చేస్తుంది

**చిట్టినగర్, న్యూస్‌టుడే:** సమాజంలో మానవ విలువల పరిరక్షణకు గ్రంథపఠనమే శరణ్యమని విక్రమ్ పబ్లిషర్స్ అధినేత రావిక్రింది రామస్వామి అన్నారు. కొత్తపేట కేబీఎన్ కళాశాల గ్రంథాలయ విభాగం ఆధ్వర్యంలో 48వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల వేడుకలు శనివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా రామస్వామి మాట్లాడుతూ పుస్తక పఠనం కేవలం విజ్ఞానాన్నే కాకుండా సంస్కారాన్ని అందించి వ్యక్తి ఉన్నతంగా ఎదిగేందుకు దోహదపడుతున్నారు. పుస్తకం హస్తభూషణమే కాకుండా నిజమైన మార్గదర్శిగా ఉంటుందనానరు. సాహితీవేత్త డాక్టర్ వారణాశి వెంకట భానుమూర్తి మాట్లాడుతూ గ్రంథాలు అనేక మంది జీవితాలను ప్రభావితం చేస్తుందన్నారు. మహాత్మా గాంధీ, జవహర్‌లాల్ నెహ్రూ, అంబేద్కర్ వంటి మహనీయులను సైతం పుస్తకాలు ఎంతగానో ప్రభావితం చేశాయని పేర్కొన్నారు. పుస్తకాలను కొనుగోలు చేయడమే కాకుండా దానిని చదివి అందులోని విషయాన్ని గ్రహించినప్పుడే సార్థకత లభిస్తుందన్నారు. గ్రంథాలయాలను పరిరక్షించుకోవడంతో పాటు పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకుంటే సమాజం మరింత అభ్యున్నతి సాధిస్తుందన్నారు. అంతేకాకుండా విద్యార్థులు గ్రంథాలయాలను వినియోగించుకోవాలని, గ్రంథాలయ వికాసానికి ప్రభుత్వాలు చేయూతనివ్వాలని సూచించారు. కళాశాల కార్యదర్శి రజిత్‌కుమార్ మాట్లాడుతూ తమ కళాశాల గ్రంథాలయంలో 1965 నుంచి ఇప్పటి వరకు సుమారుగా 58వేల పుస్తకాలు ఉన్నాయన్నారు. అలాగే డిజిటల్ లైబ్రరీ ద్వారా అనేక వేల పుస్తకాలు అందుబాటులో ఉంచినట్లు వివరించారు. అనంతరం కళాశాల గ్రంథాలయ విభాగంలో ప్రదర్శించిన పుస్తక ప్రదర్శన విశేషంగా ఆకట్టుకుంది. కార్యక్రమంలో ప్రిన్సిపల్స్ పి.కృష్ణమూర్తి. టీ.భాగ్యకుమార్, తెలుగు విభాగాధిపతి చలపతిరావు, లైబ్రరియన్ తిరుపతిరావు, తదితరులు పాల్గొన్నారు.



జ్యోతి ప్రకాశనం చేస్తున్న రామస్వామి

ఆంధ్రప్రభ

ఆదివారం, 15 నవంబర్ 2015

## కేబీఎన్‌లో ప్రారంభమైన గ్రంధాలయ వారోత్సవాలు

**వన్‌టౌన్, నవంబర్ 14 (కెఎన్‌ఎన్)**

పాతబస్తీలోని కెబియన్ కాలేజీలో 48వ జాతీయ గ్రంధాలయ వారోత్సవాలు శనివారం ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా విచ్చేసిన విక్రమ్ పబ్లిషర్స్ అధినేత, విజయవాడ బుక్ ఫెస్టివల్ సొసైటీ మాజీ అధ్యక్షులు రావిక్రింది రామస్వామి పాల్గొని జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పుస్తక పఠనం ప్రతి ఒక్కరి జీవితంలో భాగస్వామ్యం కావాలని చెప్పారు. విజ్ఞానంతో పాటు సంస్కారాన్ని అందించి సమాజంలో ఉన్నతులుగా తీర్చిదిద్దుతుందన్నారు. మరో అతిధిగా విచ్చేసిన సాహితీవేత్త డాక్టర్ వారణాసి వెంకట భానుమూర్తి మాట్లాడుతూ గ్రంధాలు అనేక మంది జీవితాలను ప్రభావితం చేసాయన్నారు. ఈకార్యక్రమంలో కళాశాల కమిటీ సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ ఎన్. రజిత్ కుమార్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ వి. నారాయణరావు, కాలేజీ గ్రంధాలయ విభాగాధిపతి వీ. తిరుపతిరావు, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ టీ. భాగ్యకుమార్, తెలుగు విభాగాధిపతి డాక్టర్ జేవి. చలపతిరావు తదితరులు పాల్గొన్నారు.



జ్యోతిప్రజ్వలనతో కార్యక్రమాలను ప్రారంభిస్తున్న విక్రమ్ పబ్లిషర్స్ అధినేత రామస్వామి

సాక్షి 15-11-15

విజయవాడ వెస్ట్ 5

అమరావతి

## మానవీయతను పెంచే గ్రంథపఠనం

**బుక్ ఫెస్టివల్ సొసైటీ మాజీ అధ్యక్షుడు రామస్వామి**

వన్‌టౌన్: నిరంతర గ్రంథ పఠనంతో విజ్ఞానం, మానవీయత పెంపొందించవచ్చని విక్రమ్ పబ్లిషర్స్ అధినేత, విజయవాడ బుక్ ఫెస్టివల్ సొసైటీ మాజీ అధ్యక్షుడు రావిక్రింది రామస్వామి అన్నారు. కేబీఎన్ కళాశాల గ్రంథాలయ విభాగం ఆధ్వర్యంలో జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు శనివారం ప్రారంభించారు. ముఖ్యఅతిథి రామస్వామి మాట్లాడుతూ పుస్తక పఠనం సంస్కారాన్ని అందించి ఉన్నతులుగా తీర్చిదిద్దుతుందని తెలిపారు. పుస్తకం హస్తభూషణమే కాకుండా మార్గదర్శిగా పేర్కొన్నారు. మరో అతిథి, సాహితీవేత్త డాక్టర్ వారణాశి వెంకట భానుమూర్తి మాట్లాడుతూ గాంధీజీ, నెహ్రూ, అంబేద్కర్ వంటి మహనీయులను ఆయా పుస్తకాలు ప్రభావితం చేశాయన్నారు. సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ ఎస్.రజిత్‌కుమార్ మాట్లాడుతూ కళాశాల గ్రంథాలయ వికాసానికి యజమాన్యం నిరంతరం అండగా ఉంటుందని తెలిపారు. కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ వి.నారాయణరావు మాట్లాడుతూ నార్లవారు చిరిగిన చొక్కా అయినా ధరించి పుస్తకాన్ని చదుకోవాలని సూచించారన్నారు. విజ్ఞానాన్ని, ఉన్నతమైన ఆలోచనా విధానాన్ని పుస్తకాలు అందిస్తాయని వివరించారు. కళాశాల గ్రంథాలయ విభాగాధిపతి వి.తిరుపతిరావు మాట్లాడుతూ ప్రస్తుతం యూజీ, పీజీ గ్రంథాలయాల్లో సుమారు 58 వేల పుస్తకాలు ఉన్నాయన్నారు. డిజిటల్ లైబ్రరీలో అనేక వేల పుస్తకాలు విద్యార్థులకు అందుబాటులో ఉంచుతున్నట్లు వివరించారు. 17, 18 తేదీల్లో నగరంలోని హైస్కూల్, కళాశాలల విద్యార్థులకు పలు అంశాలలో పోటీలు నిర్వహిస్తున్నట్లు వివరించారు. కార్యక్రమంలో జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ టి.భాగ్యకుమార్, తెలుగు విభాగాధిపతి డాక్టర్ జేవీ చలపతిరావు తదితరులు ప్రసంగించారు.


**ప్రకటన**

నా క్లయింట్లు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆర్.ఏ.సి.పి.సి. విజయవాడ వారి నంజాయిషీ పొంది యావన్మందికి తెలియజేయునది ఏమనగా [illegible]






ప్రతి అచ్చులో ఒక విశేషమైన విజ్ఞానముంది. పుస్తకాల్లో ఎక్కినవి... పత్రికల్లో అచ్చు అయిన ప్రతిదానిలో ఏదో ఒక సత్యం... తెలియని విషయం దాగుంటుంది. దాన్నెపుడూ తక్కువ అంచనా వేయొద్దు..

– మహాత్మగాంధీ

గ్రంథాలయాలు విజ్ఞానాన్ని సముపార్జించే కేంద్రాలు.. ప్రపంచ పరిజ్ఞానాన్ని తెలుసుకునే గ్రంథాలు.. మహనీయుల జీవితగాథలు.. భారత దేశ చరిత్ర పస్తకాలు.. రామాయణం.. మహాభారం వంటివి అపురూప పుస్తకాల వల్లే తెలుస్తాయి. కేవలం పాఠ్యాంశాలలోని విజ్ఞానమే కాకుండా జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో విజ్ఞానాన్ని పొందేందుకు.. మారుతున్న కాలానికి అనుగుణంగా మేధస్సును పెంచుకునే విజ్ఞాన ఆలయం గ్రంథాలయమే. ఇలాంటి విజ్ఞాన అపురూపాలు కొత్తపేట కేబీఎన్ కళాశాల గ్రంథాలయంలో 58 వేలకు ఉన్నాయి. ఎన్నో అద్భుతమైన పుస్తకాలను ఇది నిలయం.

- చిట్టినగర్(విజయవాడ), న్యూస్‌టుడే

# 58 వేల అపురూపాలు



## కేబీఎన్‌లో కొలువైన అరుదైన పుస్తకాలు

సర్వలోకాతీతం, సమస్త వృత్తి రహితం, పంచేద్రియాలు అతీతమగు పరమాత్మను తెలుసుకొనుటకు బ్రహ్మ విద్య అవసరం. బ్రహ్మ జ్ఞానం తెలుసుకొను గ్రంథాలు సంస్కృతంలో తప్పితే తెలుగులో లేవు. అయితే బ్రహ్మవిద్య పేరుతో తెలుగులో దీన్ని అనువదించారు. సద్గురు లక్షణము, సాధన చతుశయము, తాపత్రయములు, ఈషణ త్రయముల గురించి బ్రహ్మవిద్య గ్రంథంలో సవివరంగా పొందుపరిచారు. దీన్ని పరమ హంస రచించగా, గుంటూరుకు చెందిన చంద్రిక ప్రెస్ వారు 1922లో ముద్రించిన అతి పురాతనమైన పుస్తకం. ఇది ఒక్కసారే ముద్రితమైంది.

### నాట్య శాస్త్ర గ్రంథం

సర్వకళకి నాట్యమే మూలం. నటరాజు అయిన శివుని నాట్యం నుంచే కళలు ఉద్భవించాయని అట్టి పర్యవసానమే ఈ నాట్యశాస్త్ర ఆవిర్భావం. ఈ శాస్త్రమును సంస్కృతంలో భరతముని రచించగా తెలుగులో 1954లో సెప్టెంబరు నుంచి 1957 వరకు డాక్టర్ పోనంగి శ్రీరామ అప్పారావు వివరణాత్మకంగా చేతి ప్రతులను రచించారు. 11.7.1957లో మహాపండితులు ఆచార్య ఖండవల్లి లక్ష్మీరంజనం చేతుల మీదుగా ప్రారంభించారు. అయితే ఈ గ్రంథంపై తొలిసారిగా 26.2.1958లో శ్రీకృష్ణదేవరాయ ఆంధ్ర భాషా నిలయంలో ఆనాటి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆర్థిక శాఖ మంత్రి బెజవాడ గోపాల్‌రెడ్డి అధ్యక్షతన డాక్టర్ బిరుదునాజు రామరాజు ఉపన్యాసం ద్వారా ఈ గ్రంథానికి ఆవిష్కరణ జరిగింది. ఈ గ్రంథానికి 1960లో రచయిత పోనంగి జాతీయ అవార్డు అందుకున్నారు. దీన్ని సాహిత్య అకాడమి వారు అందించారు.

### వ్రజ భాష, అవధీ భాష...

ఈ పుస్తకం 1926లో లక్నో విశ్వవిద్యాలయం ప్రచురించింది. పూర్వకాలపు కవులు వారి భాషా ప్రయోగాన్ని నేటితరం ఉపాధ్యాయులకు, పట్టణ బోధన సులువుగా అర్థం కాదు. ఆనాటి సాహిత్య రచనలను హిందీలో వ్రజ భాష, అవధీ భాషలలో రచించారు. ఆనాటి రచయితల భావములను అర్థం చేసుకోవడానికి ఈ రెండు భాషా నిఘంటువులు ఉపయోగం.

**తులసీదాస్ రామచరితమానస్:** తులసీదాస్ రామచరితమానస్ ఉత్తర భారతీయులు ఎంతో పవిత్ర గ్రంథంగా భావిస్తారు. ఈ గ్రంథ విశిష్టత స్వయంగా ఆయన భాషా పటిమలు, భావపటిమలు నేటి తరం ఉపాధ్యాయులకు మార్గదర్శకం.


### భారత సంగ్రామ చరిత్ర

భారత దేశ సంగ్రామ చరిత్ర, యూరోపియన్లు భారతదేశాన్ని ఎలా హస్తగతం చేసుకున్నారు..? వారి పాలన, భారతీయుల తిరుగుబావుటా ఘట్టాలు ఇందులో పూర్తిగా పొందుపరిచారు. భారత దేశాన్ని హస్తగతం చేసుకున్న బ్రిటీషు వారు దేశంపై పూర్తి స్థాయిలో ఆధీనంలోకి తీసుకోవడానికి 50 ఏళ్ల పట్టిందని గ్రంథం చెబుతుంది. తొలిసారిగా సిరాజ్‌ఉద్‌దౌలా అనే రాజు ఫ్రెంచ్, బ్రిటిషువారిని ఇండియా నుంచి వెళ్లిపొమ్మని ఆదేశించారు. దీంతో వారు నిరాకరించడంతో 1756 మే 28న యుద్ధం ప్రకటించిన ఘటన ఇందులో కూలంకుషంగా ఉంది. అలాగే సన్యాసి రెబల్స్, మరుదూ బ్రదర్స్, ట్రావెన్‌కోర్‌కు చెందిన వేలు తంబి దివాన్, అవధ్‌కు చెందిన వజీర్ ఆలీనవాబ్, కిట్టూరుకు చెందిన రాణిచిన్నమ్మ, రాయప్ప, టిటూమిర్‌సెంథల్ విప్లవ నాయకుడు తిల్‌కామజీ, సంభాల్‌పూర్ విప్లవనాయకుడు సురేంద్రసాయి అదే సమయంలో తొలిగా తిరుగుబావుటా ఎగుర వేసిన ప్రముఖుల చిత్రాలు, మహిళా నాయకుల, విప్లవకారుల చిత్రాలు, సంగ్రామ ఘట్టాలు, సమావేశాలు, యుద్ధ పోరాటాలు బొమ్మలు ఆకర్షణీయంగా ఉన్నాయి. విద్యార్థులు ఆసక్తిగా చదివించే విధంగా ఈ గ్రంథాన్ని జీ.ఐ.ఆధ్య రచన చేయగా నేషనల్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషనల్ రీసెర్చ్ ట్రైనింగ్ ఎంటర్ వారు 1907లో ముద్రణ చేశారు.

### వాల్మీకీ రామాయణం...

శ్రీమదాంధ్ర మహాభారతం సంబంధించి ఒక్కొక్కటికీ 20 వాల్యూమ్స్ వరకూ ఉన్నాయి. త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ జీయర్‌స్వామి సంస్కృతంలో రచించిన వాల్మీకి రామాయణం ఏడు కాండలు తొలి ప్రతులను చుండూరు వెంకటరెడ్డి ట్రస్టు వారు కేబీఎన్ కళాశాలకు దానం చేశారు. అవి ఇప్పటికీ చెక్కుచెరదకుండా ఉన్నాయి. విజ్ఞాన సరస్వం, అష్టాదశ పురాణం, పరిపాలన న్యాయపదకోశం, ప్రౌఢ వ్యాకరణం, లక్షణ పూర్ణిమ, వేయి పడగలు, అధర్వన కాళికావళి, చంథోదర్పణము, అప్పకవీమము, సులక్షణసారము, నాటకలోకం, నాశికేతుపాసనము, పంచమహాకావ్యాలు, ప్రబంధములు, ఆంధ్రభాషా వికాసము, ఆంధ్రనాటక రంగ చరిత్ర, లక్షణ శిరోమణి, కౌటిల్యుని అర్ధ శాస్త్రం (తెలుగు అనువాదము), శ్రీరామకథామృతం, మీరాభాయి పదావళి పుస్తకం, సూరదాస్ రచించిన సూరసాగర్ హిందీ పుస్తకం, హిందీకహావత్, విశ్వహిందీ, ముహవరే నిఘంటువులు, మానస సరోవరం 8 భాగాలు, పలు హిందీవ్యాకరణ వంటి పుస్తకాలు ఉన్నాయి.








కళాశాలలోని వివిధ విభాగాలకు చెందిన విభాగాధిపతులు ఆయా సబ్జెక్టులకు, విజ్ఞానానికి సంబంధించిన పుస్తకాలు సూచించిన మేరకు కళాశాల పాలకవర్గం, అధ్యాపకులు, విద్యార్థులు కలిసి చర్చించుకొని బడ్జెట్ కేటాయించి, కావాల్సిన పస్తకాలను కొంటాం. చిన్న సైజు పురుగులు, సూక్ష్మక్రిములు, దుమ్ము ధూళి పట్టకుండా ప్రతి రోజూ జాగ్రత్తలు తీసుకుంటాం. విద్యార్థి అడిగిన పుస్తకం సులువుగా తీసుకునేందుకు బార్‌కోడింగ్ ఇస్తాం.

**- తిరుపతిరావు, కేబీఎన్ కళాశాల, గ్రంథపాలకుడు**

### శ్రీకృష్ణ చరిత్ర




మానవునిలో ఉన్న చెడు లక్షణాలను నిర్మూలించి వారిలో పరివర్తన తీసుకురావడానికి అన్ని రకాల ప్రయత్నాలు ఉద్బోదించడం. ఒకవేళ అప్పటికీ మార్పు రాకపోతే అలాంటి దుష్టశక్తులు సమాజానికి చీడ పురుగులుగా పరిణమిస్తే, అవసరమైతే వారిని భూమి మీద లేకుండా సంహరించడానికి వెనుకాడని సుఖశాంతులకు సుపరిపాలనకు సౌఖ్యవంతులుగా నడుచుకునే రీతిలో కృష్ణుడి ఇచ్చిన సందేశాన్ని గ్రంథం రూపంలో అందించారు. కళ్లకు కట్టినట్లుగా చిత్రరూపణ ఉంటుంది. భక్తి వేదాంత బుక్ ట్రస్టు వారు 1970లో న్యూయార్కులో దీన్ని ముద్రించారు. ఈ గ్రంథం మూడు పర్వాలు. కేవలం న్యూయార్క్ ప్రాంతంలోనే దొరుకుతాయి. అయితే కేబీఎన్ కళాశాల పూర్వ విద్యార్థి న్యూయార్క్‌లో స్థిరపడి ఈ గ్రంథాలు కళాశాల లైబ్రరీకి పంపించినట్లు నిర్వాహకులు తెలిపారు.

### తెలుగు నాటక వికాసం




నాటక విశిష్టత పాశ్చాత్య నాటకాలు ప్రాచీనాంధ్ర దేశం, సంగీత నృత్య నాట్యముల వికాసం, దృశ్య కళారూపములను సమగ్రంగా విశ్లేషణ ఈ గ్రంథ పాముఖ్యత. ఇది ఒక గొప్ప నిఘంటువు. ఉపాధ్యాయులకు, విద్యార్థులకు, పరిశోధకులకు ఉపయుక్తంగా ఉంటుంది. పూర్వ నిఘంటువుల కంటే అధికంగా దీనిలో పదాలు ఉన్నాయి. శబ్ద స్వరూపం, అర్ధ విశస్త్రషములను వివరిస్తుంది. 18 పురాణాల్లోని పూర్వ గాధలకు సంబంధించిన వ్యక్తుల విషయాల వివరణ ఇచ్చే ఆంధ్ర నిఘంటువుగా పేరొంది. ద్వైవీయమైన మహాకావ్యంగా చెప్తారు. విశ్వశ్రేయమే పరమ లక్ష్యం. సంస్కృతికి మూలం పవిత్రం. ప్రతి అక్షరంలోనూ దివ్యత్వాన్ని దీపింప చేసే గ్రంథం ఇది.

### ఖగోళశాస్త్ర గ్రంథం



ఖగోళ శాస్త్రానికి సంబంధించిన గ్రంథం అద్భుతంగా రూపొందించారు. దానిలో నక్షత్రాలు వాటి పనితీరు, గ్రహాలు, విశ్వంలో వస్తున్న మార్పులు, వాతావరణంలో మార్పులు, శాటిలైట్ వంటి వారి గురించి విద్యార్థులు సమగ్రంగా తెలుసుకోవచ్చు. దీనిలో గ్రహాలు , నక్షత్రాలు, ఏ విధంగా తిరుగుతాయి. కాలానుగుణంగా వచ్చే మార్పులను బొమ్మల ద్వారా నిక్షిప్తం చేశారు. ఈ అరుదైన గ్రంథం ఇక్కడ నిక్షిప్తం చేశారు. దీనిని పార్తిక్ మొరీ అనే వ్యక్తి రచించగా మిలీనియం హౌస్ పబ్లికేషన్ వారు 1950లో ముద్రించారు.

# PAPER CLIPPINGS – VALEDICTORY – 19TH NOVEMBER, 2015

ప్రజాశక్తి
విజయవాడ
శుక్రవారం 20-11-2015

## పుస్తకం...విజ్ఞాన భాండాగారం

ప్రజాశక్తి - వన్‌టౌన్

పుస్తకం విజ్ఞాన భాండాగారమని ఎంఎల్‌సి ఎఎస్ రామకృష్ణ అన్నారు. మారుతున్న సాంకేతిక ప్రపంచంలో ఎన్ని మార్పులు సంభవిస్తున్నా పుస్తకానికున్న విలువ వెలకట్టలేనిదన్నారు. కెబిఎన్ కాలేజీ గ్రంథాలయ విభాగం ఆధ్వర్యంలో జరుగుతున్న 48వ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు సభ గురువారం కాలేజీలోని సెమినార్ హాల్లో జరిగింది. ఈ సభలో పాల్గొన్న ఎంఎల్‌సి రామకృష్ణ మాట్లాడుతూ పుస్తకాలకు మించిన స్నేహితుడు, విజ్ఞాన సాధనం మరొకటి లేదన్నారు. ఎపి గ్రంథాలయ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రావి శారద మాట్లాడుతూ గతంతో పోలిస్తే పుస్తక పఠనం తగ్గిందని చెప్పడంలో ఎటువంటి వాస్తవం లేదన్నారు. కాలేజీ పాలక మండలి కార్యదర్శి ఎస్ రజిత్‌కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు గ్రంథాలయాల అవశ్యకతను గుర్తించాలన్నారు. ఈ


మాట్లాడుతున్న ఎంఎల్‌సి రామకృష్ణ

వారోత్సవాల సందర్భంగా నిర్వహించిన వివిధ పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులను అందించగా ఈ కార్యక్రమంలో కాలేజీ ప్రిన్సిపాల్ పి కృష్ణమూర్తి, వైస్ ప్రిన్సిపాల్ వి నారాయణరావు, గ్రంథాలయ విభాగాధిపతి తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.

---

సాక్షి
20-11-15
విజయవాడ
అమరావతి
వెస్ట్ 5

## గ్రంథపఠనంతో ఆత్మస్థైర్యం పెంపు


మాట్లాడుతున్న ఎమ్మెల్సీ రామకృష్ణ

ఎమ్మెల్సీ రామకృష్ణ

వన్‌టౌన్: గ్రంథపఠనం పాఠకుల్లో ఆత్మస్థైర్యాన్ని పెంపొందిస్తుందని ఎమ్మెల్సీ ఏఎస్ రామకృష్ణ అన్నారు. కేబీఎన్ కళాశాల గ్రంథాలయ విభాగం ఆధ్వర్యంలో గ్రంథాలయ వారోత్సవాల ముగింపు సభ గురువారం కళాశాల ప్రాంగణంలో జరిగింది. ముఖ్యఅతిథి రామకృష్ణ మాట్లాడుతూ పుస్తకం తరగని విజ్ఞాన గని అన్నారు. సాంకేతిక వికాసం నేపథ్యంలో సామాజిక మాధ్యమాలు అనేకం అందుబాటులోకి వచ్చాయని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ రావి శారదా మాట్లాడుతూ పుస్తక పఠనం తగ్గిందని చెప్పడంలో వాస్తవం లేదన్నారు. విద్యార్థులు పాఠ్యాంశాలకు చెందిన పుస్తకాలే కాకుండా తమకు నచ్చిన పుస్తకాలను ఎంచుకొని చదవాలని సూచించారు. కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ ఎస్.రజిత్‌కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు గ్రంథాలయాల ఆవశ్యకతను గుర్తించాలన్నారు. వారం రోజులుగా నిర్వహించిన వివిధ పోటీల విజేతలకు అతిథులు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.కృష్ణమూర్తి, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ వి.నారాయణరావు, గ్రంథాలయ విభాగాధిపతి వి.తిరుపతిరావు ప్రసంగించారు. అధ్యాపకులు డేవిడ్‌జాన్సన్, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు. తెలుగు విభాగాధిపతి డాక్టర్ జేవీ చలపతిరావు వ్యాఖ్యాతగా వ్యవహరించారు.

---

శుక్రవారం, 20 నవంబర్ 2015
ఆంధ్రప్రభ

## తరగని విజ్ఞాన గని 'పుస్తకం'


మాట్లాడుతున్న ఎమ్మెల్సీ రామకృష్ణ

వన్‌టౌన్, నవంబర్ 19 (ఐఎన్ఎన్) ఆధునికంగా ఎన్ని సాంకేతిక మాధ్యమాలు అందుబాటులోకి వచ్చినా పుస్తకం తరగని విజ్ఞాన గని అని కృష్ణా, గుంటూరు ఉపాధ్యాయ నియోజక వర్గ శాసనమండలి సభ్యులు ఏఎస్. రామకృష్ణ అన్నారు. పాతబస్తీలోని కెబియన్ కళాశాలలో 48వ గ్రంథాలయ వారోత్సవ కార్యక్రమాలు అత్యంత ఘనంగా జరుగుతున్న విషయం విదితమే. ఈ కార్యక్రమాలు గురువారంతో ముగిసాయి. ఈ ముగింపు సభా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన రామకృష్ణ మాట్లాడుతూ ప్రస్తుతం సాంకేతికంగా ప్రపంచం అభివృద్ది సాధించిందన్నారు. దీని వలన ఏవిధమైన సమాచారమైనా చిటికెల అందుబాటులోకి వస్తుందన్నారు. అయితే దీని వలన లాభం ఎంత ఉందో నష్టం కూడా అంతే ఉంటుందన్నారు. కాని నాటికీ నేటికీ ఏనాటికైనా పుస్తకంను మించిన స్నేహితులు, విజ్ఞాన గని మరొకటి లేదన్నారు. పుస్తకాలనాధారంగా ఎంతోమందిని ఆదర్శంగా తీసుకుని జీవితాలను ఉన్నతంగా తీర్చిదిద్దుకున్న వారు అనేక మంది ఉన్నారని చెప్పారు. మరో అతిథి ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ రావి శారద మాట్లాడుతూ పుస్తక పఠనం రోజురోజుకూ పెరుగుతుందే కాని తగ్గటం లేదన్నారు. ఈకార్యక్రమంలో కళాశాల కమిటీ కార్యదర్శి ఎస్. రజిత్ కుమార్, ప్రిన్సిపాల్ డాక్టర్ పి. కృష్ణమూర్తి, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ వి. నారాయణరావు, గ్రంథాలయ విభాగాధిపతి వీ. తిరుపతిరావు, అధ్యాపకులు డేవిడ్ జాన్సన్, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

తెలుగు విభాగాధిపతి డాక్టర్ జేవి. చలపతిరావు వ్యాఖ్యాతగా వ్యవహరించారు. ఈ సందర్భంగా నగరంలోని వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులకు నిర్వహించిన పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతి ప్రదానం చేసారు.

---

2
ఆంధ్రభూమి శుక్రవారం, 20 నవంబర్ 2015, విజయవాడ

## పుస్తకం తరగని విజ్ఞాన గని

పాతబస్తీ, నవంబర్ 19: ఆధునికంగా ఎన్ని సాంకేతిక మాధ్యమాలు అందుబాటులోకి వచ్చినా పుస్తకం తరగని విజ్ఞాన గని అని కృష్ణా - గుంటూరు ఉపాధ్యాయ నియోజక వర్గ శాసనమండలి సభ్యులు ఎఎస్ రామకృష్ణ అన్నారు. కాకరపర్తి భావనారాయణ కళాశాల గ్రంథాలయ విభాగం ఆధ్వర్యంలో జరుగుతున్న 48వ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు సభ గురువారం సాయంత్రం ఆ కళాశాల ప్రాంగణంలో జరిగింది. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్సీ ఏఎస్ రామకృష్ణ మాట్లాడుతూ నూతన సాంకేతిక వికాసం నేపథ్యంలో సామాజిక మాధ్యమాలు అనేకం అందుబాటులోకి వచ్చాయన్నారు. 58 వేల పుస్తకాలతో కెబిఎన్ గ్రంథాలయం అపూర్వంగా ఉందని కొనియాడారు. ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ రావి శారదా మాట్లాడుతూ పుస్తక పఠనం తగ్గిందని చెప్పడంలో ఎటువంటి వాస్తం లేదన్నారు. విజ్ఞానాన్ని అందించే గొప్ప సాధనం పుస్తకమన్నారు. కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ ఎస్ రజిత్‌కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు గ్రంథాలయాల ఆవశ్యకతను గుర్తించాలన్నారు. కెబిఎన్ కళాశాల గ్రంథాలయంలో అనేక అపురూపమైన గ్రంథాలున్నాయన్నారు. ఈ సందర్భంగా వారం రోజులుగా నిర్వహించిన వివిధ పోటీల విజేతలకు అతిథుల చేతుల మీదుగా బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి కృష్ణమూర్తి, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ వి నారాయణరావు, గ్రంథాలయ విభాగాధిపతి వి తిరుపతిరావులు ప్రసంగించారు. అధ్యాపకులు డేవిడ్‌జాన్సన్, ప్రకాష్ తదితరులు పాల్గొనగా తెలుగు విభాగాధిపతి డాక్టర్ జెవి చలపతిరావు వ్యాఖ్యాతగా వ్యవహరించారు.

# Report

## 48th National Library Week Celebrations

## 14th – 19th November, 2015

Organized by

## Department of Library & Information Science

48th National Library Week was celebrated by the Department of Library & Information Science, KBN College from 14th November, 2015 to 19th November, 2015. The Programme was inaugurated by Sri R. Ramaswamy, President, SKPVV Hindu High Schools Committee at 10.00 am in the Reading Room. Dr. V. V. Bhanu Murthy, Co-ordinator, Sri Kanyakaparameswari Kalavedika was the Guest of Honour on the occasion. The Chief Guest in his speech stressed on the importance of Library in shaping the career of the students. Competitions were conducted to Intermediate, Degree, PG and School Students. All the students participated enthusiastically in Essay Writing, Spell Out, Elocution, Quiz & Paper Presentation competitions conducted during the Library Week Celebrations.

The National Library Week celebrations came to an end on 19th November, 2015 at 5.00 PM. Dr. Raavi Sarada was the Chief Guest and Sri Rama Krishna, MLC was the Guest of Honour.

The Chief Guest in her message said that reading books will help to enhance the knowledge and she added that every student should have a goal in their lives which can be fulfilled only with the help of book reading in library. The Valedictory session was presided by Principal Dr. P. Krishna Murthy, Vice – Principal, Dr. V. Narayana Rao, Librarian V. Thirupathi Rao. Prizes were distributed to the winners in the competitions by the Chief Guest and other dignitaries on the occasion.